
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
17వ వసంతంలోకి
శనివారం 25 మే 2024
పేజీలు 8

# జిల్లాల కుదింపు పై.. కసరత్తు








- 5 జిల్లాల్లో మిగిలేది రెండేనా?
- కాంగ్రెస్ సర్కార్ నిర్ణయంపై ప్రజల అయోమయం
- ఎన్నికల కోడ్ తర్వాత పున:ర్విభజన

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** పరిపాలన సౌలభ్యం కోసం గత టిఆర్‌యస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రేవంత్‌రెడ్డి సర్కార్ కొత్తకొత్త ఆలోచనలతో ముందుకు వెలుతుంది. టియస్ స్థానంలో టిజిని గజిట్‌లో ఖరార్ చేస్తూ ఇక ముందు వాహనాలకు టియస్ స్థానంలో టిజి పేరిట రిజిస్ట్రేషన్లు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక దీవాళ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఆర్థిక భారం తగ్గించుకోవడానికి ఇక ఏకైక మార్గం జిల్లాల కుదింపుపై ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల జిల్లాల కుదింపుపై కూడా ప్రకటన చేశారు. ఇదే జరిగితే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 5 జిల్లాలుగా ఉన్న చోట ఇక మిగిలేది రెండే అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎమ్మెల్సీ, పార్లమెంట్ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత పున:ర్విభజనకు శ్రీకారం చుడుతాను అని ప్రచారం జరుగుతుంది. ఈ అంశం ఇప్పుడు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా తీవ్ర చర్చ జరగుతుంది. అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలో 10 జిల్లాలు ఉన్నచోట 31 జిల్లాలను ఏర్పాటు చేశారు. ప్రజల డిమాండ్ మేరకు ములుగు, నారాయణపేట జిల్లాలను కూడా ఏర్పాటు చేసి రికార్డు స్థాపించారు. అంతేగాకుండా ప్రతి జిల్లాకేంద్రంలో కలెక్టరేట్‌లు ఏర్పాటు చేసి అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలను ఓకేచోట చేర్చి పరిపాలన సాగించారు. అప్పట్లో కెసిఆర్‌కు అంటకాగిన మంత్రులు ఒత్తిడి తేవడంతో కొన్ని జిల్లాలు ఏర్పాటు అయినట్లు విమర్శలు ఉన్నాయి. అందులో ఒకే ఒక ఎమ్మెల్యే ఉన్న వనపర్తి నియోజకవర్గాన్ని కూడా ప్రత్యేక జిల్లాగా మార్చడం గమనార్హం. అప్పటి వ్యవసాయ శాఖా మంత్రి నిరంజన్‌రెడ్డి ఒత్తిడి మేరకే రాజకీయ ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని వనపర్తిని జిల్లాగా ఏర్పాటు చేశారు అని పలువురు అంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ జిల్లాకు చెందిన రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఆర్థిక పరిస్థితులు అధిగమించేందుకు జిల్లాల కుదింపుకు శ్రీకారం చుట్టినట్టు తెలుస్తుంది. ప్రస్తుతం ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో 14 అసెంబ్లీ నియోజకవర్గాలు, 2 పార్లమెంట్ స్థానాలు ఉన్నాయి. గతంలో ఉన్న రాజకీయ పరిస్తుతులు, నైసర్గిక స్వరూపం కారణంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఒక్కటే జిల్లా కేంద్రంగా ఉంది. అంతకు ముందు పరిస్తుతులను బట్టి చూస్తే నాగర్‌కర్నూల్ ఒక్కటే జిల్లాగా ఉంది. కొత్తజిల్లాలు ఏర్పాటు కావడంతో మహబూబ్‌నగర్ జిల్లాలో జోగులాంబ గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్,

మిగతా 2లో

## డిసిసిబి బ్యాంకు అవినీతిపై..
# సిఐడి ఎంక్వైరీ

- నియోజకవర్గంలో 1827 అకౌంట్స్‌లో అవినీతి
- 10 కోట్ల మేర అవకతవకలు






**అమ్రాబాద్, మేజర్‌న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలోని డిసిసిబి బ్యాంకులో 2017, 18, 19 ఆర్థిక సంవత్సరాలలో జరిగిన ఆర్థిక అవినీతిపైసిఐడి అధికారులు శుక్రవారం వంకేశ్వరం గ్రామంలో దర్యాప్తు నిర్వహించారు. డిసిఒ పత్యా నాయక్ పోలీసు పిర్యాదు మేరకు క్రైం నెంబర్ 65/2023 ప్రకారం కేసు నమోదైందని, దీనిని సీఐడీకి అప్పగించగా సిఐడి మహబూబ్ నాగర్ డిఎస్పీ శంకర్, సిఐలు సైదులు, లక్ష్మణ్, సిబ్బంది ఎక్వైరీ నిర్వహించారు. సిఐ లక్ష్మణ్ వివరాల ప్రకారం అచ్చంపేట డిసిసిబి పరిధిలోని అన్ని మండలాలలో 1827 అకౌట్లలో సుమారు కోటి రూపాయల వరకు అవకతవకలు జరిగినట్లు ఆడిటర్లు గుర్తించారన్నారు.

2లో

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

- రైతులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉంచాలి
- కలెక్టర్ పిఉదయ్ కుమార్



**నాగర్ కర్నూల్, మేజర్‌న్యూస్:** వరి కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో డబ్బులు ఇప్పించేలా చూడాలని జిల్లా పి.  కలెక్టర్ ఉదయ్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని కొల్లాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఉదయ్ కుమార్ అదనపు కలెక్టర్ సీతారామారావుతో కలిసి పరిశీలించారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం గురించి నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుందని సంతృప్తి వ్యక్తం చేశారు జిల్లాలో మిగిలి ఉన్న ధాన్యాన్ని కూడా కొనుగోలు పూర్తి చేసి మిల్లులకు తరలించాలని అధికారులకు ఆదేశించారు. నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 202 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చెయ్యగా 148 కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 6212 మంది రైతుల నుండి 36,560 మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేయడం జరిగిందని, ఇప్పటివరకు 3,968 రైతులకు రూ 50 కోట్ల 11 లక్షల రూపాయలను రైతులకు చెల్లించడం జరిగిందని, మిగతా రైతులందరికీ సకాలంలో డబ్బులు చెల్లింపులు అయ్యేలా అధికారులు చర్యలు తీసుకున్నారని తెలిపారు. అంతకుముందు కొనుగోలు కేంద్రంలో రైతుల సౌకర్యార్థం కేంద్రంలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని కలెక్టర్ ఆరా తీశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉంచాలని సూచించారు. అన్నిశాఖల అధికారులు పరస్పర సమన్వయంతో జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహిస్తూ తుది దశకు చేర్చారని అన్నారు. ఇదే స్పూర్తితో పని చేస్తూ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరపాలని అధికారులకు సూచించారు. తద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియ వేగవంతం అవుతుందని తెలిపారు. అకాల వర్షాలకు రైతులు కంగారు పడొద్దని ప్రతి రైతు పండించిన ప్రతి దాన్యం చివరి గింజలను కొనుగోలు పూర్తి చేస్తామని ,ప్రతి సెంటర్ ధాన్యం చివరి గింజ కొనే వరకు కొనుగోలు చేసే వరకు పనిచేస్తుందని తెలిపారు. లారీలలో లోడ్ చేసి ఎప్పటికప్పుడు నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని, మిల్లుల వద్ద ధాన్యం అన్ లోడింగ్ వెంటవెంటనే జరిగేలా పర్యవేక్షణ జరపాలన్నారు.ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీలను పూర్తి చేయాలని, తద్వారా రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరుగుతాయని అన్నారు. కలెక్టర్ వెంట కొల్లాపూర్ ఆర్డిఓ నాగరాజ్, తహసిల్దార్, సంబంధిత ధాన్యం కొలుగోలు కేంద్రాల నిర్వహకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో కనీస మౌలిక వసతుల పనులను త్వరగా పూర్తిచేయాలి

- జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టవలసిన కనీస మౌలిక వసతులకు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలోని సమావేశ మందిరంలో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులపై సంబంధిత అధికారులతో మండలాల వారిగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు చేపట్టవలసిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. వారం రోజులలో అన్ని పాఠశాలల్లో కనీసం 50 శాంతం పనులు పూర్తి కావాలన్నారు. చేపట్టే పనులకు నిధుల కొరత లేదని, చేపడుతున్న పనులన్నీ నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలన్నారు. పాఠశాలలు పున ప్రారంభం అయ్యేలోగా పనులన్నీ పూర్తి కావాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలని సూచించారు. పనులలో నిర్లక్ష్యం వహిస్తే తీవ్ర చర్యలు తప్పవని హెచ్చరించారు.



## జిల్లాల కుదింపుపై కసరత్తు

(మొదటిపేజీ తరువాయి)

నారాయణపేట, మహబూబ్‌నగర్ జిల్లాలుగా ఏర్పడ్డాయి. ఈ అన్నిజిల్లాల్లో కూడా కలెక్టరేట్లు వెలిశాయి. జిల్లా ఎస్‌పి కార్యాలయాలు కూడా నెలకొల్పాయి. కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాలను కుదించినట్లు అయితే గద్వాల, వనపర్తి, నారాయణపేట జిల్లాలు ఒకపై డివిజన్ కేంద్రాలుగానే మిగిలిపోతాయా? అనే అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్ 2 పార్లమెంట్ స్థానాల్లో చెరొక జిల్లాలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు సేవలందించే దిశగా ఇప్పటి ప్రభుత్వం ఆలోచిస్తుందని పలువురు అంటున్నారు. జిల్లాలు కుదించినట్లు అయితే జరుగబోయే పరిణామాలు ఏమిటో, ఎలా ఉంటాయో అనే కోణంలో ప్రజల నాడి తెలుసుకొనేందుకు అధికార పార్టీ నేతలు తహతహలాడుతున్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత జరుగబోయే పరిణామాలు ఏలా ఉంటాయో వేచి చూద్దాం.

## సిఐడి ఎంక్వైరీ

(మొదటిపేజీ తరువాయి)



మొదటి విడత దర్యాప్తులో భాగంగా వంకేశ్వరం గ్రామంలో 215 మంది లబ్ధిదారులను గుర్తించామని వారితో నేరుగా వాంగ్మూలం తీసుకుంటున్నట్లు తెలిపారు. కాగా చాలా మంది ముందుకు రావడం లేదని మూడు రోజులుగా ఎంక్వైరీ జరిపినా కేవలం 28 మంది మాత్రమే హాజరయినట్లు తెలిపారు. చనిపోయిన వారి పేర్లతో, భూమి లేని వారి పేర్లపై అప్పులు తీసుకున్నట్లు లక్ష రుణం ఇచ్చినట్లు చూపి సగం ఇచ్చి సగం దళారులు కాజేసినట్లు కొందరు ఆరోపిస్తున్నట్లు దృష్టికి వచ్చిందని అన్నారు. దర్యాప్తు అనంతరం వివరాలు వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు.

## ఈదురు గాలులు ,వర్షానికి నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు, చెట్లు .




**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** ఆకస్మాత్తుగా వచ్చిన భారీ ఈదురు గాలులతో కూడిన వర్షానికి మండలం లోని కారూర్ గ్రామం లో మూడు విద్యుత్ స్తంభాలు , భారీ చెట్లు నేలకు వరిగాయి.అక్కడక్కడ రైతుల పండించిన పంటలు తడిసిపోయి ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉరుములు మెరుపులు వచ్చే అవకాశం ఉంది అని అధికారులు తెలిపారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలిచిన డి ఆర్ డి ఓ నాగేంద్రం



**వనపర్తి రూరల్, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పెద్దగూడెం తండా గ్రామంలో శుక్రవారం వాటరింగ్ డే కార్యక్రమంలో భాగంగా డి ఆర్ డి ఓ నాగేంద్రం గ్రామానికి సంబంధించిన అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలకు నీరు పోశారు. అదేవిధంగా నాచహళ్లిలో ఉపాధి పనికి సంబంధించి డిసిల్టింగ్ ఆఫ్ ఎంఐ ట్యాంక్ వర్క్ ను సందర్శించి ఉపాధి కూలీలకు సమయపాలన పాటించి కొలతల ప్రకారం పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నాగేంద్రం ,ఎంపీడీవో రాఘవ ,పంచాయతీ కార్యదర్శి రామచంద్రయ్య ,ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన కల్పించిన డి.ఎస్.పి



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ లో కార్డెన్ సెర్చ్ డీఎస్పీ హఠాత్తు పరిణామం ద్వారా 69 టూ వీలరు మోటర్ సైకిలను సరైన పత్రాలు లేనందువలన పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రజలకు చట్టంపై అవగాహన కల్పించి తగు ముందస్తు జాగ్రత్తలు తెలియజేశారు. పల్లెటూరు లలో బాల్యవివాహాలు చేయకూడదని, మైనర్ బాలురులకు టూవీలర్ మోటార్ సైకిల్ ఇవ్వకూడదని తల్లిదండ్రులు తెలియజేశారు. పల్లెటూర్లలో, పట్టణాలలో సీసీ కెమెరాలు ఉంచుకుంటే ఎటువంటి దోపిడీలు, ప్రమాదాలు జరిగిన వెంటనే వాటిని తనిఖీ చేయగలమని, సైబర్ నేరగాలతో జాగ్రత్తగా ఉండాలని, వాహనాల మీద వెళ్లేటప్పుడు భద్రతలను ఉపయోగించాలని, చిన్న చిన్న వాటికి పెద్దవి చేసుకోకుండా సమస్యలను సర్దుబాటు చేసుకోవాలని, వాహనాల మీద ప్రయాణించేటప్పుడు అధిక స్పీడ్ వెళ్లరాదని, పోలీస్ నియమ నిబంధనలో అతిక్రమించకూడదని పలు రకాలుగా ప్రజలకు డి.ఎస్.పి సత్యనారాయణ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి సత్యనారాయణ, శాంతినగర్ సిఐ రత్నం, ఎస్సై సంతోష్ , కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# నర్సరీలను పరిశీలించిన ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్





**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రామచంద్రపురం శాంతిగూడెం బుగ్గరాయి తండా లో నర్సరీ కంపోస్ట్ షెడ్డు స్మశాన వాటికలను శుక్రవారం ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తుందదంతో గ్రామాల్లో సిజన్ వ్యాధులు రాకుండ పారిశుద్ధ పనులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. నర్సరీలో పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించాలని అన్నారు.అలాగే చనిపోయిన మొక్కల స్థానంలో బ్యాగుల్లో కొత్త విత్తనాలు నాటాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీ ఓ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న కంటి ఉచిత వైద్య శిబిరం



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దిండి చింతపల్లి గ్రామంలో అదే గ్రామానికి చెందిన ఇందుర్తి కుటుంబం వారి ఆధ్వర్యంలో శంకర నేత్రాలయ కంటి ఆసుపత్రి చెన్నై వారిచే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తూ ఐదు రోజులుగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి ఆర్ అండ్ బిఈఎన్‌సి గణపతి రెడ్డిలు మాట్లాడుతూ మనిషి జీవితంలో కండ్లు చాలా ముఖ్యమని కండ్లు లేని జీవితం శూన్యం అన్నారు. ఇట్టి ఉచిత వైద్య శిబిరాన్ని వారం రోజులుగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అత్యాధునిక పద్ధతిలో ఇక్కడే కంటి ఆపరేషన్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి నేత్రాలయ ట్రస్టు చెన్నైలో ఒకటి ప్రస్తుతం మన తెలంగాణలో ఇక్కడే మొదటిసారిగా క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షలకు వచ్చిన వారందరికీ భోజన వసతిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## దాడిచేసి గాయపరచిన కేసులో నిందితుడికి రెండు సంవత్సరాల జైలు శిక్ష, జరిమానా

## - గద్వాల్ 1వ అదనపు జేఎంఎఫ్‌సి కోర్టు జడ్జీ ఉదయ్ నాయక్



**గద్వాల మేజర్ న్యూస్ :** ఇరు కుటుంబాల కు చెందిన పోలాల మధ్య ఉన్న గేట్ల ను తొలగించడమే కాకుండా, అడ్డు వచ్చిన వారి పై అకారణంగా దాడి చేసి గాయపరిచిన కేసులో ఏ1 నిందితుడికి రెండు సంవత్సరాల జైలు మరియు 1000/- రూపాయాల జరిమానా విధిస్తూ 1వ అడిషనల్ జే ఎం ఎఫ్ సి కోర్టు జడ్జి గద్వాల్, ప్రిన్సిపల్ జే ఎం ఎఫ్‌సి గద్వాల్ కోర్టు ఇంచార్జి జడ్జి డి. ఉదయ్ నాయక్ తీర్పును వెల్లడించారు. మల్దకల్ మండలము చిప్పదొడ్డికి చెందిన వడ్డే రాముడు తేది 18.09.2016 నాడు తన సోదరులు, తండ్రి తో కలిసి పొలంలో పనులు చేసుకుంటుండగా ప్రక్క పొలం వారు అయిన కుమ్మరి ఆంజనేయులు, చిన్న మాదన్న, పెద్ద గోవిందు,హన్మంతులు వచ్చి ఇరు పొలాల మధ్యల ఉన్న పొలం గెట్టును పారతో తొలగిస్తుండగా అది గమనించిన వడ్డే రాముడు, తన తండ్రి,సోదరులు అక్కడకు వచ్చి పొలం గెట్టును ఎందుకు తొలగిస్తున్నారు అని అడుగుతుండగా కుమ్మరి ఆంజనేయులు రాయి తో ఫిర్యాదు పై కొట్టగా రక్త గాయం అయినది అని, మిగత వారు తమ తండ్రిని,సోదరులను చేతులతో కొట్టి కాళ్ళతో తన్నినారు అని కావున అట్టి వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని తేది 19.09.2016నాడు మల్దకల్ పోలీస్ స్టేషన్ కు వచ్చి పిర్యాదు చేయగా మల్దకల్ పోలీస్ లు పై వ్యక్తుల పై కేసు నమోదు చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ రితిరాజ్ ఆదేశానుసారం కోర్టులో కేసు ట్రయల్ సమయంలో డి. ఎస్పీ సత్యనారాయణ సూచనలతో , గద్వాల్ సి . ఐ బీమ్ కుమార్ పర్యవేక్షణలో మల్దకల్ ఎస్సై కోర్టులో సాక్ష్యం చెప్పే విధంగా సాక్షులను మోటివేట్ చేయడం జరిగింది. 1వ అడిషనల్ జే ఎం ఎఫ్ సి కోర్టు జడ్జి గద్వాల్, ప్రిన్సిపల్ జే ఎం ఎఫ్ సి గద్వాల్ కోర్టు ఇరువురి వాదనలు విన్నా తరవాత ఏ 1 పై నేరం ఋజువు కావడం తో ఏ 1 నిందితుడు కుమ్మరి ఆంజనేయులు తండ్రి పెద్ద రాముడు, వయసు – 21 సం "లు, గ్రామం చిప్ప దొడ్డి కు రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు 1000/- రూపాయాల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.నేరస్థుడికి జైలు శిక్ష పడడానికి అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ భవాని, కోర్టు కానిస్టేబుల్ లు రామ్ దాస్, స్వామి రాజులు సహకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కేసు ఇన్వెస్టిగేషన్ అధికారులు అయిన అప్పటి ఏ.ఎస్సై కేశవ రావు,ఎస్సై లు నవీన్ సింగ్, ప్రస్తుత ఎస్సై సురేష్ గౌడ్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ భవాని ని, కోర్టు అధికారులు రామ్ దాస్, స్వామీ రాజు లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** బాధితకుటుంబాలకు అండగా ఉంటామని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామానికి చెందిన నాప జంగయ్య, పెరుమాళ్ళ కృష్ణయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు, శుక్రవారం విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములుతో కలిసి బాధితుల నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధర్యం కల్పించారు, అనంతరం ఇరు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు, నాయకులు సంజీవ్ కుమార్, సురేందర్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, దామోదర్ గౌడ్, రాకేష్ కుమార్, రమాకాంత్ రెడ్డి, పడకంటి వెంకటేష్, చంద్రకాంత్, గ్రామస్థులు ఉన్నారు.

## వివాహానికి ఆర్థిక సహాయం



**కౌకుంట్ల మేజర్‌న్యూస్:** కౌకుంట్ల మండలానికి చెందిన కొత్వాల్ హమీద్ కూతురు వివాహానికి వై శ్రీనివాస్ రెడ్డి పెళ్లి ఖర్చుల నిమిత్తం రూపాయలు 10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వై శ్రీనివాస్ రెడ్డి కి ఆ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్యపు రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, శంకరయ్య, అఖిల్, తదితరులు పాల్గొన్నరు.

## విత్తన మేళ 2024సదస్సు




**కౌకుంట్ల మేజర్‌న్యూస్:** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంతీయ వ్యవసాయం పరిశోధన స్థానం పాలెం లో విత్తన మేళ- 2024 సదస్సుకు దేవ స్త్రకద్ర కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో గోపన్ పల్లి గ్రామం మరియు తదితర గ్రామాల నుండి విత్తన మేళ సదస్సుకు రైతులు వెళ్ళడం జరిగింది ఈ రైతు సదస్సుకు రాంరెడ్డి, నారాయణరెడ్డి, రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శివకుమార్, వెంకట్రాములు, కృష్ణయ్య, తిరుపతి రెడ్డి, సుధాకర్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## గోకారయ్య స్వామి దర్గాను దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు



**శ్రీరంగాపురం మేజర్‌న్యూస్ :** వెంకటాపూర్ గ్రామంలో పురాతనమైనటువంటి గోకారయ్య స్వామి దర్గాను పునః నిర్మించారు. అట్టి దర్గాను ఈరోజు శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు దర్శించుకుని భక్తిశ్రద్ధలతో వారి యొక్క మొక్కులు చెల్లించుకోవడం జరిగింది. శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నాగౌడ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయుడు,మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఈ కురుమన్న, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జే ఆశన్న, వెంకటాపూర్ గ్రామ అధ్యక్షులు వెంకటస్వామి మరియు చిన్న గోవిందు, కురుమయ్య, పరశు రాములు,ప్రసన్న కుమార్ శాశి భూషన్, బోయ విజయ్ కుమార్, చింతలయ, దేవి,భాస్కర్, గోపాల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూన్8న జాతీయ లోక్ అదాలత్ : సీనియర్ సివిల్ జెడ్ సబిత




**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** జూన్ 8న జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా తక్షణమే చర్యలు ప్రారంభించాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా సమితి కార్యదర్శి సబిత అన్నారు. లోక్ అదాలత్ విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై నాగర్ కర్నూల్ జిల్లా కోర్టులో శుక్రవారం ఆమె ఇతర న్యాయమూర్తులు, న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి సబిత మాట్లాడుతూ జూన్ 8వ తేదీ నాగర్ కర్నూలు జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్ను నిర్వహించనున్నట్లు తెలిపారు. రాజీ పడదగిన క్రిమినల్ కేసులను గుర్తించి కక్షిదారులకు నోటీసులు పంపాలని మెజిస్ట్రేట్లను ఆదేశించారు. చెల్లని చెక్కుల కేసులు, భార్యాభర్తల మధ్య తగాదాలు వంటి కేసులు పరిష్కారం అవుతాయని, వాటిపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని తెలిపారు. కక్షిదారులకు జాతీయ లోక్ అదాలత్ ప్రయోజనాలను వివరించి వారిని రాజీ దిశగా ప్రోత్సహించాలని ఆమె సూచించారు. సివిల్ కేసులు ముఖ్యంగా రుణ వసూలు కేసులలో సులభ వాయిదాల రూపంలో కూడా అప్పు చెల్లించేలా రాజీ పడవచ్చని, ఈ కేసులో లోక్ అదాలత్ ఇచ్చే అవార్డును చట్ట ప్రకారం అమలు చేయవచ్చని చెప్పారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని వివిధ రకాల కేసులలో ఇబ్బందులు పడుతున్న ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు. ఈ సమావేశంలో రెండోవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీనిధి, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాధాకృష్ణ, కార్యదర్శి పర్వత్ రెడ్డి ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** క్రీడలతోనే మానసిక ఉల్లాసం, శరీర దృఢత్వం పెంపొందితాయని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని మినీ స్టేడియంలో కల్వకుర్తి క్రీడాకారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కల్వకుర్తి ప్రీమియర్ లీగ్ 3 క్రికెట్ టోర్నీని ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు, అనంతరం క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు, అదేవిధంగా క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్ననాటి నుండే విద్యతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు, క్రీడాకారులు గెలుపోటములు సమానంగా స్వీకరించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్, జడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్, మున్సిపల్ చైర్మన్ సత్యం, మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు, కాంగ్రెస్ యువజన రాష్ట్ర నాయకుడు కాయితీ ఆశాదీప్ రెడ్డి, చీమర్ల అర్జున్ రెడ్డి, బాలు నాయక్, రాకేష్, సంతు యాదవ్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, పులిజాల చంద్రకాంత్, తదితరులు ఉన్నారు.

# నాణ్యమైన విత్తన ఎంపికతోనే అధిక దిగుబడులు : ఏడీఆర్ డాక్టర్ మల్లారెడ్డి




**బిజినపల్లి మేజర్ న్యూస్:** రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకొని సాగు చేస్తే అధిక దిగుబడులతో లాభాలను ఆర్జించవచ్చని ప్రొఫెసర్ జయ శంకర్ దక్షిణ తెలంగాణ వ్యవసాయ పరిశోధన కేంద్రం సహా సంచాలకులు డాక్టర్ మల్లా రెడ్డి అన్నారు. మండలంలోని పాలెంలోని ఆర్ఎఆర్ఎస్లోని ఆడిటోరియంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విత్తన మేళాకు జిల్లా నలుమూలల నుంచి వందలాది మంది రైతులు తమకు అవసరమైన విత్తనాలను కొనుగోలు చేసుకొని, వివిధ పంటల సాగులో తీసుకోవల్సిన జాగ్రత్తలను, యాజమాన్య పద్ధతులను, సలహాలు, సూచనలను వ్యవసాయ శాస్త్రవేత్తలు సమావేశంలో వివరించారు. ఈసందర్భంగా ఏడీఆర్ మల్లారెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన, మేలైన విత్తనాలను రైతులకు అందించడమే లక్ష్యంగా నిర్వహించిన విత్తన మేళా విజయవంతమైదని ఆయన అన్నారు. విత్తనం విత్తేందుకు అవసరమైన వాతావరణ పరిస్థితులు, నేల స్వభావం, పంట కాలం, నీటి లభ్యత వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని పంట రకాని విత్తుకొని నాణ్యమైన పంట దిగుబడితో లాభాలను ఆర్జించవచ్చన్నారు. దక్షిణ తెలంగాణ వ్యాప్తంగా అధిక శాతం ఉన్న తేలికపాటి నేలలకు అనువైన పంట రకాలను విత్తుకోవడం వల్ల రైతులకు పెట్టుబడి, నీటి అవసరం, తెగుళ్ళ బెడద తక్కువగా ఉంటుందన్నారు. పంటల సాగులో రైతులకు ఎలాంటి సందేహాలు కలిగిన ప్రాంతీయ పరిశోధన కేంద్రం, కేవీకే శాస్త్రవేత్తలను సంప్రదించి నివృత్తి చేసుకొని వ్యవసాయాని పండుగగా మార్చుకోవాలని కోరారు. అంతకు ముందు రైత లకు అందుబాటులో ఉన్న కంది, ఆముదం, వరి, పెసర, మినుము, పచ్చజొన్న వంటి విత్తన రకాలను కొనుగోలు చేసిన రైతులకు అందజేశారు. కార్యక్రమంలో కోనీకే కోఆర్డినేటర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పుష్పవతి, నాబార్డ్ డీడీఎం మనోహర్ రెడ్డి. కేవీకే కోఆర్డినేటర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, ఏరువాక కోఆర్డినేటర్ డాక్టర్ భరత్ భూషన్, లావణ్య రమణారెడ్డి, కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ బి.రాజశేఖర్, డాక్టర్ ఆదిశంకర్, అర్ఫేఆర్ఎస్ శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# గత సంవత్సరండిసెంబర్‌లో జరిగిన చిక్కేపల్లి మల్లేష్ హత్యకు ఎలాంటి రాజకీయ సంబంధం లేదు : జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** గత సంవత్సరం నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగిన నాగర్ కర్నూల్ జిల్లా పెద్ద కొత్తపల్లి మండలం లోని గంట్రావుపల్లి గ్రామ శివార్ లో తేది 29.12.2023 రోజు రాత్రి సమయం లో చిక్కేపల్లి మల్లేష్ ను అదే గ్రామానికి చెందిన చిక్కేపల్లి నరేష్ మరియు అతని బామ్మర్ది ఆడేం గిరి ఏ గురువయ్యలు భూ వివాదం విషయంలో ఇద్దరు కలిసి చంపినారు అని మల్లేష్ భార్య నిర్మల పిర్యాదు చేయగా. అట్టి పిర్యాదు పైన పెద్దకొత్తపల్లి పోలీస్ స్టేషన్ లో %జతీ.చీశీ.203/2023 బ/ం 302 తీ/ష 34 ఖ్రాజ% నమోదు చేసి, దర్యాప్తు చేయగా, దర్యాప్తులో చిక్కేపల్లి మల్లేష్ మరియు చిక్కేపల్లి నరేష్ మద్యలో సర్వే నెం. 499లో గల ఒక్క ఎకరం భూమి విషయంలో భూతగదాలు మరియు పాతకక్షల ఉన్నందున వీటిని మనసులో పెట్టుకొని చిక్కేపల్లి మల్లేష్ ను చిక్కేపల్లి నరేష్ మరియు అతని బామ్మర్ది ఆడేం గిరి ఏ గురువయ్యలు, జె.మల్లయ్య సహాయంతో హత్య చేసినట్లు దర్యాప్తులో తేలింది. నేరస్తులను తేది 31.12.2023 రోజు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించి, మార్చి 27.వ తేదీన అంతిమ రిపోర్ట్ ను కూడా కోర్టు కు సమర్పించడం జరిగిందనిఇట్టి హత్య కేవలం భూ తగాదాలు మరియు పాతకక్షల వలనే జరిగిందని దీనిలో ఎటువంటి రాజకీయ కోణం లేదు. జిల్లా ఎస్పీ గైక్వాడ్ రఘునాథ్ ఒక ప్రకటనలో తెలిపారు నిన్న తేది 23/05/2024 రోజు నకొంత మంది రాజకీయ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించి ఇట్టి చిక్కేపల్లి మల్లేష్ హత్య కూడా రాజకీయా కోణంలోనే జరిగింది అని తెలిపినరు. వాస్తవానికి చిక్కేపల్లి మల్లేష్ మరియు అతని పాలివాడు అయిన చిక్కేపల్లి నరేష్ కు మద్య ఉన్న భూతగాదాలు మరియు పాతకక్షల వలన జరిగింది. ఇందులో ఎటువంటి రాజకీయ సంబంధం లేదు అని నాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు.

## కన్నుల పండుగగా లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం



**వెల్దండ మేజర్ న్యూస్ :** మండలపరిధిలోని బైరాపూర్ గ్రామంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రథోత్సవ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామంలోనీ పురవీధుల మీదుగా రథోత్సవాన్ని యువకులు ఉత్సాహంగా లాగారు. రథోత్సవం సందర్భంగా గ్రామంలోనీ మహిళల కోలాటాలు. సంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. రథోత్సవ కార్యక్రమానికి. మాజీ సర్పంచ్ కుమార్. కాంగ్రెస్ నాయకులు రాజు యాదవ్. శ్రీను. శ్రీశైలం. బాలస్వామి. రమేష్‌లు. గ్రామ భక్తులతో పాటు తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## నర్సరీలు పరిశీలించిన ఎంపీడీవో



**వెల్దండ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రాచుర్, తిమ్మినోనిపల్లి గ్రామాలలో ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి శుక్రవారం వనం నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో డంపింగ్ యార్డులను. కంపోస్ట్ ఫామ్‌లను పరిశీలించారు. అలాగే మొక్కలకు నీరు పట్టారు. నాటిన మొక్కలను కాపాడుకునేందుకు కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. వర్షాకాలం నాటికి మొక్కలని సిద్ధంగా ఉంచి నాఎందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఆయన వెంట ఏపిఓ ఈశ్వర్, ఈసి దేవేందర్, పంచాయతీ కార్యదర్శి పద్మ ఉన్నారు

## రైతులకు వ్యవసాయ చట్టాలపై అవగాహన సదస్సు



**మక్తల్, మేజర్ న్యూస్:** మక్తల్ మండల పరిధిలోని దాసర్ దొడ్డి తిరుమలపూర్ గ్రామాల్లో వ్యవసాయ శాఖ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తరపున రైతులకు వ్యవసాయ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమనికి మండల వ్యవసాయఅధికారి మిథున్ చక్రవర్తి అడ్వకేట్స్ హాజరై మాట్లాడుతూ రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనుగోలు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పంటవిత్తే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తగు సూచనలు చేశారు. న్యాయ సేవాధికార సంస్థ అడ్వకేట్స్ దత్తాత్రేయ, సురేందర్, సూర్య ప్రకాష్ గ,ఏ.ఈ.ఓ యోగీశ్వర్ రెడ్డి, గ్రామ ప్రత్యేక అధికారి సమీనా, గ్రామ పంచాయతీ కార్యదర్శి గౌతమ్, దాసర్ దొడ్డి మాజీ సర్పంచ్ చిన్న దాసరి నర్సిములు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సర్టిఫికెట్స్‌ను అందజేసిన జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు



**మక్తల్ మేజర్ న్యూస్ :** మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావో పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన నలబై ఐదు రోజులపాటు ఉచిత టైలరింగ్ శిక్షణ గురువారంతో పూర్తి అయిన సందర్భంగా మక్తల్ మండల కేంద్రంలో సర్టిఫికెట్స్‌ను జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు అందజేశారు. మక్తల్ సి.డి.పి.ఓ,సరోజినీ జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్ నరసింహ, విజయ్, అనిత, శ్రావణి, స్వప్న, రేణుక ఉన్నారు

# వ్యవసాయం భారమైతే - చెరువుల మరమ్మత్తు పెనుభారం

**- పెద్దరాయినేని చెరువు తూముల మరమ్మత్తుకు పూనుకున్న ఆయకట్టు రైతులు**

**- రైతులను ఏకతాటిపై తెచ్చిన నీళ్లు పారేదెట్లా చూస్తేనే గుండె చెరువు (సూర్య వార్త)**






**లింగాల, మేజర్ న్యూస్:** ఏళ్ల తరబడి పెదరాయనేని చెరువు అభివృద్ధికి నోచుకోవడం లేదని అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ప్రయోజనం లేకపోవడంతో ఆయకట్టు రైతులే అప్పు చేసి మరీ చెరువు రెండు తూముల మరమ్మతు పనులకు చేయించడానికి పూనుకున్నారు. మండల కేంద్ర మైన లింగాల శివారులోని పెద్దరాయినేని చెరువు కింద 700 ఎకరాల ఆయకట్టు ఉన్నది. 120 మత్స్యకార కుటుంబాలకు ఈ చెరువు జీవనాధారం. సూర్య దినపత్రిక లో నీళ్లు పారేదెట్లా చూస్తేనే గుండె చెరువు అనే శీర్షికన వచ్చిన వార్త ఆయకట్టు దారులను ఏకతాటిపై తెచ్చింది. శుక్రవారం ఆయకట్టు రైతు కొండ మోని సత్యం ముదిరాజ్ మాట్లాడుతూ పెద్దరాయినేని చెరువు మరమ్మత్తు పనులు చేపట్టకపోవడం వల్ల గత కొన్ని ఏళ్ళుగా ఆయకట్టు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గత ఐదేళ్లుగా ఇరిగేషన్ అధికారులు, ప్రజా ప్రతినిధులకు తమ బాధలను చెప్పుకున్న అధికారులు చెరువును పరిశీలించి ప్రభుత్వం వద్ద నిధుల కొరతతో పనులు ముందుకు సాగడం లేదని అంటున్నారని తెలిపారు. చెరువు రెండు తూములు మరమ్మతులకు గురై లీకేజీలు ఏర్పడి నీళ్లు వృధాగా పోతున్నాయని అన్నారు. తూములను మరమ్మత్తు చేయించకపోతే రాబోయే వర్షాకాలంలో వచ్చే నీరునిల్వ ఉండవనివాపోయారు. తక్షణమే రెండు తూముల మరమ్మత్తు చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. వ్యవసాయమే భారమైతే చెరువు మరమ్మతు పనులు ఆయకట్టు రైతులకు ఆర్థికంగా పెనుబారంగా మారిందని తెలిపారు. కొంతమంది ఆయకట్టుదారులు ఇబ్బందులు పడుతూ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తూముల తాత్కాలిక మరమ్మత్తు పనులు చేయించడంకోసం ముందుకు వచ్చారని తెలిపారు. మెకానిక్ చెరువు వద్దకు వచ్చి తూములను పరిశీలించా రన్నారు. రెండు తూములకు సుమారు 70 వేలు,చిన్న చిన్న పనులకు 30వేలు సుమారు రు.1లక్ష వరకు ఖర్చు అవుతుందని వెల్లడించారు. కిందికి చొచ్చుకొనిపోయి, చీల్లులు ఫడ్డ తూములను మరమ్మత్తు చేపిస్తూ లీకేజీలను నివారిస్తే చెరువులో నీళ్లు నిలువ ఉండి రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. పంటల సాగు చేయాలనుకున్న కాల్వలు పూడ్చుకొనిపోయి నీరు సక్రమంగా అందే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలుగు తెగిపోయి ఏళ్ల గడుస్తున్నా మరమ్మతుకు నోచుకోలేదన్నారు. అలుగు కుంకిపోవడంతో దానికింద తూము నుండి వచ్చిన భూగర్భ కాలువ పూడ్చుకొనిపోయి నీళ్లు పారకపోవడంతో రైతులకు సాగునీరు అందక నష్టపోతున్నట్లు వెల్లడించారు. అలుగు కుంగిపోయి పెద్ద గండిపడిందని పెద్ద వర్షం వస్తే అడుగు మొత్తం కొట్టుకొని పోయే ప్రమాదం ఉందని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రైతులకు శాశ్వత ప్రయోజనాలు చేకూర్చే విధంగా చెరువుకుఅభివృద్ధిపనులనుచేపట్టాలని ఆయకట్టుదారులు కోరుతున్నారు.

# పచ్చి రొట్టె ఎరువుల సాగు పై రైతులకు అవగాహన

**- వ్యవసాయ విస్తరణ అధికారి భరత సింహ**



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలంలోని బుడ్డారెడ్డిపల్లి గ్రామం లో వ్యవసాయ విస్తరణాధికారి భరత్ సింహా ఆధ్వర్యంలో రైతులకు పచ్చి రొట్టె ఎరువులు సాగు మరియు విత్తనాలు తీసుకునే సమయంలో జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మాట్లాడుతూ పచ్చిరొట్టె ఎరువును అందించే పచ్చిరొట్ట పైర్ల పెంపకం, వినియోగం చాలా సులభమే కాకుండా తక్కువ ఖర్చుతో భూమికి ఎక్కువ పోషకాలను అందిస్తుంది. జనుము, జీలుగ, పెసర, పిల్లి పెసర, అలసంద వంటి పైర్లను పూ మొగ్గ దశ వరకు పెంచి భూమిలో కలియ దున్నడాన్ని పచ్చిరొట్ట ఎరువుగా పరిగణిస్తారు. పచ్చిరొట్ట పైరు సాగులో జీలుగ, జనుము ప్రాచుర్యంలో ఉన్నాయి. ఇవి తక్కువ సమయంలో ఎక్కువ రొట్టె పెడతాయి. భూమిలో కలియ దున్నిన తరువాత త్వరగా చివుకుతాయి. ఆకులలో ఎక్కువ నత్రజని శాతం కలిగివుంటాయి. రొట్ట ద్వారా నత్రజనిని ఎక్కువగా పొందుతాయి. ఈ మొక్కలు లెగ్యుం జాతికి చెందినందువలన ఇవి వేర్లలోని బుడిపెలలో నత్రజనిని స్థిరీకరిస్తాయి. మరలా మొక్కకు అందేలా తోడ్పడతాయి. పచ్చిరోట ఎరువులు స్థూల సేంద్రియ ఎరువులే ఇవి నేలకు సేంద్రియ పదార్థంతో పాటు నత్రజనిని ఇస్తాయి. కానుగ వంటి చెట్ల ఆకులను లేత కొమ్మలను కోసి పొలంలో వేసి కలియ దున్నటం చేయుట వలన తగిన మోతాదులో నత్రజనిని అందజేయవచ్చు. జనుము, జీలుగ, పిల్లి పెసర, పెసర, అలసంద పచ్చిరొట్టె పైర్లగా పూతకు రావడానికి 40 నుండి 50 రోజులు పడుతుంది. వీటిని లేత పూత సమయంలో భూమిలో వేసి కలియదున్నాలి. ఈ విధంగా పచ్చిరొట్టను కలియ దున్నడం వలన భూమి సారవంతం కావడంతో పాటు పంటల దిగుబడులు కూడా అధికంగా ఉంటాయి. పర్యావరణం దెబ్బతినకుండా ఉంటుంది. రసాయనిక ఎరువుల ఖర్చు, వినియోగితలు తగ్గుతాయి. నాణ్యమైన దిగుబడులు పెరుగుతాయి. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ మరియు రైతులు పాల్గొన్నారు.

# లాలు యాదవ్ పై బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సుంకరి బాలరాజు కత్తులతో దాడి

**- గాయపడ్డ లాలూ యాదవ్ పరామర్శించిన ఎమ్మెల్యే**




**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని సాయి నగర్ కాలనీకి చెందిన పట్టణ రెండో వార్డ్ కౌన్సిలర్ భర్త సుంకర బాలరాజు గత ఎన్నికల లో ఓటమిని జీర్ణించుకోలేక శుక్రవారం ఉదయం సాయిరాం టాకీస్ సమీపంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు లాలూ యాదవ్ పై తన అనుచరులతో కలిసి కతలతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు త్రుటిలో ప్రాణాలు దక్కించుకున్న లాలు యాదవ్ ను సహచరులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ హుటాహుటిన ఆస్పత్రి కి చేరుకుని లాలూ యాదవ్ను పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న అచ్చంపేట పట్టణాన్ని ఫ్యాక్షన్ రాజకీయాలతో అరాచకాలు సృష్టించాలని బిఆర్ఎస్ నాయకులు చూస్తున్నారని, ఇటువంటి దాడులకు తాము భయపడే ప్రసక్తి లేదని, ఫ్యాక్షన్ రాజకీయాలు నల్లమల ప్రాంతంలో సృష్టిస్తే సహించబోమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు లాలు యాదవ్ పై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై బిఆర్ఎస్ పార్టీ కి చెందిన సుంకరి బాలరాజు అతని అనుచరులపై అత్యాయత్నం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జయ రాములు వర్ధంతి వేడుకలు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడం జయరాములు వర్ధంతి సందర్భంగా వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వనపర్తి పట్టణంలోని మర్రికుంట 9వ వార్డులో మాజీ ఎమ్మెల్యే గుమ్మడం జయరాములు సమాధి వద్ద పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంకి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని, వనపర్తి అభివృద్ధికి పాటుపడ్డారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే జయరాములు ప్రజల నాయకుడు అని, వనపర్తి అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యాడని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్, మాజీ కౌన్సిలర్ కృష్ణబాబు,చీర్ల ఆంజనేయులు, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్ ,రంజిత్ కుమార్, చుక్క రాజు, మన్నెంకొండ, ఆదిత్య, చీర్ల రాములు, చీర్ల అంజి, గుంట రాజు, మేడల రవి, చీర్ల మధు, దస్తగిరి, గడ్డపార రవి, మేడల కురుమూర్తి ,మేడల శివ,ఆర్ బి రవి సాగర్, నరేష్ సాగర్ ,ఈశ్వర్ గౌడ్, కార్తీక్ ,ఉదయ్, వెంకటేష్, సత్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ వివాదానికి మతతత్వ రంగు అంటించవద్దు

### - కనకదాసు విగ్రహ ప్రతిష్ఠ స్థల వివాదానికి సంబంధించి రెవెన్యూ అధికారులు స్థలం ఎవరిది అనేది గుర్తించే పనిలో ఉన్నారు

### - జిల్లా ఎస్పీ రితిరాజ్, ఐపీఎస్

**గద్వాల మేజర్ న్యూస్ :** గట్టు మండలం గోర్లఖాన్ దొడ్డి గ్రామంలో భక్త కనకదాసు విగ్రహ ప్రతిష్ఠ స్థల వివాదానికి సంబంధించి రెవెన్యూ అధికారులు ఆ స్థలం ఎవరిది అనేది గుర్తించే పనిలో ఉన్నారని, అతి త్వరలో ఆ స్థలం ఎవరిది అనేది గుర్తించడం జరుగుతుందని, అనంతరం వివాదానికి కారకులైన వారి పై పోలీస్ శాఖ చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. ఇప్పటికే ఆ వివాదాస్పద స్థలం భూ యజమానులను గుర్తించే పనిలో రెవెన్యూ శాఖ పూర్తి కసరత్తు చేస్తుందని, ఆ స్థలం యాజమాన్యానికి సంబంధించి రెవెన్యూశాఖ నిర్ణయం రాగానే వివాదానికి కారకులైన వారి పై పోలీస్ శాఖ చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అప్పటి వరకు అన్ని వర్గాల ప్రజలు శాంతియుతంగా ఉండాలని, ఈ సమస్యను ఎవరు కూడా మతతత్వ రంగులోకి మార్చవద్దని,అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ యంత్రాంగాన్ని విశ్వసించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలగే ఈ వివాదాన్ని మతాల మధ్య గొడవ గా సృష్టించి ప్రజలను రెచ్చగొట్టే వారి పైన, సోషల్ మీడియా లో పోస్టులు పెట్టే వారి పైన కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సోషల్ మీడియా పై ఇప్పటికే పోలీస్ శాఖ నిఘా పెట్టడం జరిగిందనీ జిల్లా ఎస్పీ తెలిపారు.

## జమ్ములమ్మ ఆలయంలో మంచినీటి సౌకర్యం కల్పించాలి



**వనపర్తి టౌన్, మేజర్న్యూస్:** పట్టణ ప్రజల ఆరాధ్య దేవత జమ్ములమ్మ ఆలయంలో మంచినీటి సదుపాయం కల్పించాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆలయభక్తబృందం శుక్రవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోవు మృగశిర కార్తీ సందర్భంగా వేల సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారని వారికి మంచినీళ్ళ సదుపాయం లేక ఇబ్బందులకు గురవుతున్నారని వారు తెలిపారు. ఆలయంలో ఉన్న బోరుకు మోటారు అమర్చి తాగునీళ్ళ సదుపాయం కల్పించాలని మున్సిపల్ కమిషనర్‌కు వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సబ్బిరెడ్డి యుగంధర్ రెడ్డి, చెన్నారెడ్డి, రవీందర్ రెడ్డి, మందడి వెంకటస్వామి, పెద్ద కృష్ణయ్య, రంగన్న యాదవ్, నందిమల్ల రాములు, కానాయపల్లి నాగరాజు, ఉందేకోటి చందు, ఏర్పుల శ్రీను, పెద్దమందడి శ్రీను, కురుమూర్తి పాల్గొన్నారు.

# అడ్డగోలుగా ఔషధ వ్యాపారం

### - లైసెన్సు ఒకరిది.. నిర్వహణ మరొకరిది - ప్రిస్క్రిప్షన్ లేకుండానే అమ్మకాలు
### - షాపుల్లో కానరాని ఫార్మసిస్టు - మెడికల్‌పై పరిజ్ఞానం లేని వ్యక్తులతో వ్యాపారం
### - రోగుల ప్రాణాలతో చెలగాటం - మామూళ్ల మత్తులో అధికారులు



**గద్వాల ప్రతినిధి, మేజర్న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లాలో ఔషధ వ్యాపారం అడ్డగోలుగా కొనసాగుతుంది. ధనర్జనే ధ్యేయంగా మెడికల్ షాపులు నిర్వహిస్తూ తమకు తోచిన మెడిసిన్ అంటగడుతూ అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. నిబంధనల ప్రకారం వైద్యుల ప్రిస్క్రిప్షన్ ఉంటేనే మెడికల్ షాపుల్లో మందులు ఇవ్వాలి. ఈ నిబంధనలను చాలా మంది దుకాణదారులు పాటించడం లేదు. జ్వరం, జలుబు, తలనొప్పి, కడుపునొప్పి గ్యాస్ట్రిక్ సమస్యలు, ఒంటినొప్పులు తదితర సమస్యలకు మెడికల్ షాపుల్లో అడగ్గానే మందులిస్తున్నారు. కార్డియాలజీ, సైక్రియాట్రిక్, న్యూరాలజీ, యూరాలజీ, బ్రెయిన్ స్ట్రోక్, డయాబెటిక్, బీపీ, థైరాయిడ్, యూరిన్ ఇన్ఫెక్షన్ తదితర సమస్యలకు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు ఇవ్వకూడదు. ఈ వ్యాధుల ఔషధాల్లో హై డోస్.. లో డోస్ అనే రకాలు ఉంటాయి. వ్యాధి తీవ్రత, రోగి వయసు, శరీర తత్వం తదితరాలను బట్టి డాక్టర్లు మెడిసిన్‌ను నిర్ణయిస్తారు. సాధారణంగా మెడికల్ షాపునకు వెళ్లి అడిగితే ఏ రోగానికైనా, ఎన్ని మందులు కావాలన్నా ఇచ్చేస్తున్నారు.

#### - షాపుల్లో కానరాని ఫార్మసిస్టు

మెడికల్ షాపు చిన్నదైనా పెద్దదైనా అందులో ఫార్మాసిస్ట్ ఉండాలి. మందులు ఎలా వేసుకోవాలో రోగికి విడమర్చి చెప్పాలి. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ఉంటేనే మందులు ఇవ్వాలి. రోగి శారీరక, మానసిక పరిస్థితిని బట్టి డాక్టర్ ఇచ్చిన చీటి మేరకు అవసరమైన మందులు ఇవ్వాలి. ఇలా మెడికల్ షాపుల నిర్వాహకులు నిబంధలను పాటించాలి. కానీ ఉమ్మడి జిల్లాలో మందుల దుకాణాల వ్యాపారం కిరాణ షాపుల్లా మారింది. డాక్టర్ రాసిచ్చే చిట్టీతో సంబంధం లేకుండా ఎవరడిగినా మందులు ఇచ్చేస్తున్నారు. డి-ఫార్మసీ/ఎం-ఫార్మసీ సర్టిఫికెట్ ఉంటే చాలు.. మెడికల్ షాపు పెట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. డ్రగ్ కంట్రోల్ అధికారులు పట్టించుకోకపోవడం వల్లే దుకాణదారులు నిబంధనలు పాటించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

#### - మామూళ్ల మత్తులో అధికారులు

జోగులాంబ గద్వాల జిల్లాలో అప్పుడప్పుడు తనిఖీలు చేయడం, నామమాత్రంగా కేసులు నమోదు చేసి చేతులు దులుపుకోవడం పరిపాటిగా మారింది. డ్రగ్స్ అండ్ కాస్మొటిక్స్ యాక్ట్ ప్రకారం ప్రతీ మెడికల్ షాపులో రిజిష్టర్డ్ ఫార్మసిస్టు ఉండాలి. బి-ఫార్మసీ, ఎం-ఫార్మసీ ఇలా ఏదో ఒక ఫార్మసీ కోర్సు చేసిన వారు మాత్రమే మెడికల్ షాపు నిర్వహించాలి. మెడికల్ షాపులకు అనుమతిచ్చే సమయంలో ఔషధ నియంత్రణ శాఖ అధికారులు ఫార్మాసిస్టు ఉన్నదీ లేనిదీ తనిఖీ చేయాలి. ఏరియా ఇన్‌స్పెక్టర్లు ఈ బాధ్యత నిర్వర్తించాలి. కానీ కొందరు ఏరియా ఇన్‌స్పెక్టర్లు మామూళ్ల మత్తులో చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు.

#### - కాలం చెల్లిన మందుల విక్రయాలు

డ్రగ్స్, కాలపరిమితి దాటిన, నకిలీ మందుల విక్రయాలు సైతం జోరుగా సాగుతున్నాయి. డాక్టర్ రాసిన కంపెనీ ఔషధాలు లేకుంటే, వాటికి బదులు వేరే కంపెనీ మందులను అంటగడుతున్నారు. ఏమన్నా అంటే.. 'సేమ్ ఫార్ములా.. కంపెనీ మాత్రమే వేరు. ఇది కూడా దానిలాగే పనిచేస్తుంది అని చెబుతున్నారు. జనరిక్, నాన్ జనరిక్ అనే తేడా లేకుండా షాపుల నిర్వాహకులు ఔషధ కంపెనీలతో పర్సంటేజీలు మాట్లాడుకొని వైద్యులతో కుమ్మక్కై ప్రజలను నిలువుదోపిడీ చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. రోజూ ప్రతి చిన్న, పెద్ద దుకాణాల్లో రూ. 3వేల నుంచి రూ.లక్ష వరకు వ్యాపారం జరుగుతుంది. జిల్లాలో పనిచేసే డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల అడ్రెస్సే లేదు. వారు ఎక్కడ ఉంటారో.. ఏ ప్రాంతంలో తనిఖీలు చేస్తున్నారో ఎవరికీ తెలియదు. అనేక షాపుల్లో కాలం చెల్లిన మందులు యథేచ్ఛగా అమ్ముతున్నారు. అర్హత, అనుభవం లేని వ్యక్తులు ఫార్మసిస్ట్ సర్టిఫికెట్లతో మెడికల్ షాపులను ఏర్పాటు చేస్తున్నారు. ఇష్టానుసారం మెడికల్ షాపులు నిర్వహిస్తున్నా పట్టించుకునే నాథుడు లేకుండా పోయాడు.

#### - మెడికల్‌పై పరిజ్ఞానం లేని వ్యక్తులతో వ్యాపారం

ప్రొఫెషనల్ ఫార్మసిస్టు ఆధ్వర్యంలో అవగాహన ఉన్న సిబ్బందితో మాత్రమే దుకాణాలను నిర్వహించాలి. చాలా మంది తక్కువ వేతనంతో యువకులకు పనిలో పెట్టుకుంటున్నారు. మెడికల్‌పై పరిజ్ఞానం లేని వ్యక్తులు షాపులను నడుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. డ్రగ్ కంట్రోల్ అధికారులు, ఏడీలు మెడికల్ షాపుల నిర్వాహకులతో ఒప్పందాలు చేసుకొని నిబంధనలకు పాతరేస్తున్నారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లతో ఒప్పందాలు చేసుకొని మందుల దుకాణాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా డ్రగ్ కంట్రోల్ అధికారులు స్పందించి నిబంధనలు పాటించని మెడికల్ షాపులు, కెమిస్ట్ డ్రగిస్ట్ ఏజెన్సీలపై దృష్టిసారించి నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

## నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై కఠిన చర్యలు, పిడి యాక్ట్ కేసు నమోదు

### - రైతులు అప్రమత్తంగా ఉండాలి. ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** జిల్లాలో నకిలీ విత్తనాలు అమ్మిన క్రయ, విక్రయాల పై అనుమతి లేని నాసిరకం పురుగుల మందులను అమ్ముతూ రైతులను మోసం చేస్తే అట్టి వారిపై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నకిలీ విత్తనాలు అమ్మే వారి పట్ల రైతులు మోసపోకు%శీ%డ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పి యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆరుగాలం కష్టపడి వ్యవసాయమే జీవనాధారంగా జీవిస్తూ ఉండే రైతులకు ఎవరైనా నకిలీ విత్తనాలను, నాసిరకం ఎరువులను అమ్మి మోసం చేస్తే అలాంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా పరిధిలో నకిలీ విత్తనాలను అమ్మే వారిపై పూర్తిస్థాయి నిఘ ఉంచి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించాలని పోలీసు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పోలీసులు అలాగే వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా సీడ్స్ షాప్స్, మిల్లులు, పర్టిలైజర్ షాప్సలలో తనిఖీలు చేపడుతామని ఎస్పీ తెలిపారు. ఎవరైనా నకిలీ విత్తనాలను వాహనాలలో ట్రాన్స్ పోర్ట్ చేసినట్లు అయితే అట్టి వాహనం ను సీజ్ చేయడంతో పాటు యజమాని పై పిడీ యాక్ట్ కేసు నమోదు చేయడం జరుగుతుందని కావున ట్రాన్స్ఫోర్ట్ వాహన యజమానులు గమనించాలని కోరారు. వ్యాపారులు రైతులకు విత్తనాలు విక్రయించే సమయంలో అన్ని వివరాలతో కూడిన రసీదులు తప్పకుండా ఇవ్వాలని అత్యాశకు పోయి నకిలీ విత్తనాలు విక్రయించి జైలుపాలు కాకూడదని ఎస్పీ తెలిపారు. జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో నిరంతరంగా ఆకస్మిక తనిఖీలు చేపడతామని నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని సూచించారు. అలాగే రైతులు కూడా విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని, తక్కువ ధరకు వస్తున్నాయని అత్యాసకు పోయి నకిలీ విత్తనాలు కొనవద్దు, లైసెన్సు కలిగిన వ్యాపారుల వద్ద విత్తనాలు కొనుగోలు చేసి రసీదులు తప్పకుండా తీసుకోవాలని ఆ తర్వాత రశీదులను పంట అమ్ముకునే వరకు భద్రపరుచుకోవాలి అని అన్నారు. జిల్లా లో ఎవరైనా నకిలీ విత్తనాలను అమ్మిన, సరఫరా చేసిన, లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని కోరారు. అలాంటి వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, నకిలీ విత్తనాలు అమ్మే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు అని అలాంటి వారి పై చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరించడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని అవసరమైతే పి.డి యాక్ట్ నమోదు చేయడానికి వెనుకాడబోము అని ఎస్పీ తెలిపారు.

## మృతురాలి కుటుంబం మేఘన్న చేయూత



**శ్రీరంగాపురం మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం మండల పరిధిలోని తాటిపాముల గ్రామానికి చెందిన పుల్లసి ఝాన్సీ అనారోగ్యంతో... వనపర్తి జిల్లా ఆసుపత్రి నందు మరణించడం జరిగింది. ఇట్టి విషయం మండల నాయకులు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోగా మరణించిన కుటుంబానికి సానుభూతి తెలియజేయడం జరిగింది.దుఃఖంలో ఉన్న అట్టి కుటుంబాన్ని ఓదార్చవలసిందిగా ఎంఎల్ఏ మేఘా రెడ్డి కాంగ్రెస్ నాయకులను ఆదేశించడం జరిగింది. మరణించిన కుటుంబానికి శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు పలుస రాజా గౌడ్ మరియు అంకె వెంకటయ్య నాయుడు చేతుల మీదుగా 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రభుత్వం తరుపున ఆకుటుంబాన్ని ఆదుకుంటామని మండల నాయకులు హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, శ్రీరంగాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నాగౌడ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు పలుస రాజా గౌడ్, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జే ఆశన్న, కాంగ్రెస్ నాయకులు అంకె వెంకటయ్య నాయుడు మరియు తాటిపాముల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొని మృతదేహానికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన బీజేపీ నాయకులు




**వనపర్తి రూరల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అచ్యుతపురం గ్రామం లో పెనిమిళ్ల నాగమ్మ మృతి చెందిన విషయం తెలుకున్న గ్రామ బీజేపీ ఇంచార్జి బి గాంధీ మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట బీజేపీ సీనియర్ నాయకులు నరేందర్ గౌడ్, రామస్వామి, రామస్వామి, దాది కొండన్న , గుజ్జుల రమేష్, బాలకృష్ణ ఉన్నారు.

## ఈత కోసం వెళ్లిన యువకుడు ప్రాణం తీసుకున్నాడు





**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని యన్మన్ గండ్ల గ్రామానికి చెందిన మంగలి హరిబాబు కుమారుడు ఆంజనేయులు ( 26 )శుక్రవారం మధ్యాహ్నం తన స్నేహితులతో కలిసి గ్రామ సమీపంలో గల పెద్ద చెరువులో సరదాగా ఈత కొట్టడానికి వెళ్ళాడు.ఈత కొడుతూ నీటి మధ్యకు వెళ్ళిన ఆ యువకుడికి దమ్ము వచ్చి ఊపిరాడక నీటిలో మునిగి పోతుండటం గమనించి అతడితో పాటు ఈత కొడుతున్న యువకులు నీటిలో నుండి పైకి లాగే ప్రయత్నం చేశారు. అతడిని బయటకు లాగేందుకు వారికి కూడా శక్తి సరిపోక పోవడంతో వారందరూ చూస్తుండగానే ఆ యువకుడు నీటిలో మునిగిపోయి ప్రాణాలు కోల్పోయాడు. సంఘటన గురించి తెలుసుకున్న గ్రామస్తులు అతని కుటుంబ సభ్యులు అక్కడికి వెళ్లి యువకుడు శవం కోసం చెరువు నీటిలో గాలించినా ఫలితం లేకపోవడంతో స్థానిక పోలీసులు గజ ఈతగాళ్లను పిలిపించి వారిచేత మృతదేహాన్ని బయటికి తీయించారు.

# రైతులకు డీలర్లు నాణ్యమైన విత్తనాలు మాత్రమే అమ్మాలి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి రైతులకు డీలర్లు నాణ్యమైన విత్తనాలను మాత్రమే అమ్మాలని నాగర్ కర్నూల్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎల్ రమేష్ బాబు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దాసుపల్లి గ్రామంలోని రైతు వేదికలో మండలంలోని విత్తన, ఎరువులు, పురుగుమందుల డీలర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీలర్లు తప్పనిసరిగా నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు అమ్మవలెనని, నాసిరకం విత్తనాలు అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రైతులకు విధిగా బిల్ అందజేయాలని తెలిపారు.స్టాక్ రిపోర్ట్ తప్పనిసరిగా దుకాణంలో నమోదు చేయాలని మరియు విత్తనాలను ఎక్కువ దొరకి అమ్మకూడదని, కాలపరిమితి అయిపోయిన విత్తనాలను అమ్మకూడదని తెలిపారు ఎరువులను తప్పకుండా ఈ- పి ఓస్ మెషిన్ ద్వారానే అమ్మవలెనని మరియు తగినన్ని ఎరువులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ ఎవరైనా గ్రామాలలో నకిలీ విత్తనాలను అమ్మినట్లయితే వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ సందీప్ రెడ్డి, ఎస్సై నరేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు డీలర్లు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జయరాములు వర్ధంతి





**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే జయరాములు 39వ వర్ధంతి ని ఐక్యవేదిక, బిసి సంఘాలు, బహుజన సంఘాల నాయకులు మర్రికుంట సమీపంలోని పాలకేంద్రం ముందు ఉన్న ఆయన సమాధికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా కేంద్రంలోని ఎంఐఎస్ ఫంక్షన్ హాల్ లో జయరాములు వర్ధంతి సభను , బీసీ సదస్సును ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ ప్రారంభించారు. జయరాములు ఆశయాలతో వారి అడుగుజాడల్లో నడుస్తూ బీసీలకు దామాషా ప్రకారం చట్టసభల్లో, రాబోవు స్థానిక సంస్థల్లో వాటాలు పెంచాలని వక్తలందరూ ముక్తకంఠంతో కోరారు. ఈ కార్యక్రమంలో జయరాములు కుటుంబ సభ్యులతో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, ముఖ్య వక్తగా వచ్చిన ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ , స్వేరో రాష్ట్ర నాయకులు కిరణ్ కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, హైకోర్టు అడ్వకేట్ ప్రతాప్, లెక్చరర్స్ ఫోరం అధ్యక్షుడు రామకృష్ణ, టీ జేఏస్ జిల్లా అధ్యక్షుడు ఖాదర్ పాషా, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, వనపర్తి గద్దర్ రాజారాం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సతీష్ యాదవ్ ను సభలో సన్మానించారు.

## సమాజంలో ఆదర్శవంతమైన పోలీస్ అధికారిగా తయారవ్వాలి

### - మల్టీ జోన్ రెండవ ఐజి శ్ సుధీర్ బాబు








**పాలమూరు మేజర్ న్యూస్ :** సమాజంలో ఆదర్శవంతమైన పోలీస్ అధికారిగా గుర్తింపు తెచ్చుకోవాలని మల్టీ జోన్ రెండవ ఐజి సుధీర్ బాబు అన్నారు. శుక్రవారం జడ్చర్ల పోలీస్ శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఐజి సుధీర్ బాబు మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో ఉద్యోగం చేయడమంటే సమాజసేవలో పాల్గొన్నట్లే అన్నారు. నిబద్ధతతో పని చేయాలని అనునిత్యం ఇండోర్ మరియు అవుట్డోర్ పై శిక్షణ నందు దృష్టి సారించి విజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. ప్రజలను మోసం చేసే విధానాలు మారుతున్నాయని వాటికి అడ్డుకట్ట వేసేందుకు పోలీస్ యంత్రాంగం సిద్ధమవ్వాలన్నారు. సమాజం గర్వించేటట్లు విధులు నిర్వహించాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల శిక్షణ తీసుకొని, సైబర్ నేరాలపట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం పోలీస్ శిక్షణ కేంద్రంలో మొక్కను నాటారు.కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ చిత్తరంజన్, అదనపు ఎస్పీ రాములు, డిటిసి డిఎస్పి నర్సింలు, మహబూబ్ నగర్ డి ఎస్పీ, సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ విద్యుత్ మీటర్లకు ఎంసీబీ ఏర్పాటు చేయాలి



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండల పరిధిలోని తీగలపల్లి గ్రామంలో ఉన్న విద్యుత్ స్తంభాలకు ఉన్న మీటర్లకు అక్కడక్కడ ఎంసీబి ఏర్పాటు చేయకుండా బహిరంగంగా వదిలేసిన విషయం పై ఆ గ్రామ నాయకులు నెత్తి కొప్పుల ఆశన్న స్పందించి వైర్ల తేలి ఉన్నాయి అని ప్రమాదం జరిగే అవకాశం ఉందని అంటున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు విద్యుత్ స్తంభాలకు ఉన్న మీటర్ల దగ్గర ఎంసీబీ ఏర్పాటు చేసి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

## పురుగుల మందు తాగి యువకుడు మృతి



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొంకల గ్రామానికి చెందిన బోయ గోకారి కొడుకైన శివరామ్ వయసు 22 సంవత్సరాలు గత సంవత్సరం నుండి అప్పుడప్పుడు కడుపు నొప్పితో బాధపడుతు ఉండేవాడు నిన్న తేదీ 23న రాత్రి 10 గంటలకు ఇంట్లో అన్నం తిని బయటికి వెళ్లి వస్తానని చెప్పి తర్వాత అర్ధ రాత్రి 2:30 గంటలకు తన స్నేహితుడైన తిరుమల్ కు ఫోన్ చేసి మా పొలం సమీపంలో ఉన్న ఈదమ్మ గుడి దగ్గర గడ్డి మందు తాగినానని చెప్పగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ కోలుకోలేక శుక్రవారం నాడు మధ్యాహ్నం 12 గంటలకు చనిపోయినట్లు తండ్రి ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనది.

# ప్రభుత్వ పాఠశాలల వద్ద మత్తు పదార్థాలు విక్రయాలు

● డ్రగ్స్,గంజాయి పై ఎక్సైజ్, పోలీస్ అధికారులు దృష్టి సారించాలి ● ప్రజా సమస్యల పరిష్కరించడానికే ప్రజా పాలన ● సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి

పూడూరు మేజర్ న్యూస్ (మే 24)ః అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు గ్రామాలలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మల్లేశం అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసినప్పుడే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు ముఖ్యంగా గ్రామాలలో కరెంటు, తాగునీరు సమస్యలు తలెత్తకుండా చూడాలని సూచించారు గ్రామాలలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. గ్రామాలలో ఇప్పటికే 10 కోట్ల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో సిసి రోడ్లు వేసినట్లు తెలిపారు అధికారులు ప్రతి గ్రామాన్ని సందర్శించి గ్రామాలలో ఏ సమస్య ఉన్న పరిష్కరించాలని తెలిపారు. రైతులకు కరెంటు కష్టాలు లేకుండా చూడాలని 24 గంటల ఉచిత కరెంటు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. వేసవికాలంను దృష్టిలో పెట్టుకొని ముందు చూపుతో తాగునీటి సమస్యలు తలెత్తకుండా 35 లక్షలతో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేసినట్లు తెలిపారు. నిరుపేదలందరికీ ప్రతి ఆర్థిక సమాచారానికి 3,500 ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం 200 యూనిట్స్ వరకు ఉచిత కరెంటు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎవరు కూడా కరెంటు బిల్లులు చెల్లించవద్దని సూచించారు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాల వద్ద చాక్లెట్, ఐస్ క్రీమ్లలో మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. వేరే ఇతర ప్రాంతాల నుండి వచ్చి గంజాయి మత్తు పదార్థాలు విక్రయిస్తున్న వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని టోల్ ఫ్రీ నెంబర్ 0948058577 అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మేఘమాల ప్రభాకర్ గుప్తా, కో-ఆప్షన్ సభ్యులు అయుబ్ ఖాన్, మండల ప్రత్యేక అధికారిని సుధారాణి ,ఎంపీడీవో పాండు, తాసిల్దార్ రమాదేవి, మండల విద్యాధికారి హరిచంద్ర, ఏపీఓ రాములు, ఎంపీటీసీలు సురేందర్, ఆరిఫ్ ఖాన్, లక్ష్మణ్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లాలో జోరందుకున్న ధాన్యం కొనుగోలు

● హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు
● ఇప్పటి వరకు **8,572** మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
● రైతుల ఖాతాలో రూ.**14.24** కోట్ల జమ





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 24)ః మేడ్చల్ జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు జోరందుకున్నది వివరాల్లోకి వెళితే... అధికారిక సమాచారం ప్రకారం ఇప్పటి వరకు గత సంవత్సరం కంటే అధికంగానే రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేశారు. గత ఏడాది మే 23 నాటికి 4,438. 200 టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, ఈ సారి ఇప్పటి వరకు (మే 23 నాటికి ) 8,572.800 టన్నులు ధాన్యం కొనుగోలు చేసినట్టు సమాచారం. ఈ సీజన్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన తర్వాత జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలను పరిశీలించి, సిబ్బందికి సూచనలు ఇవ్వడంతో పాటు కొనుగోలును వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే జిల్లాలో 1, 378 మంది రైతుల నుండి 8,572.800 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రూ.18.85 కోట్లకు కొనుగోలు చేసి 1,131 మంది రైతులకు రూ.14.24 కోట్లను జమ చేశారు.

కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైతులకు 82 శా తం డబ్బులు చెల్లించడం విశేషం. గత ఏడాది కంటే అధిక ధాన్యం కొనుగోలు చేశారు. గత ఏడాది ఈ సమయానికి 24 శాతం రైతుల ఖాతాలో జమ చేయగా, ఈ ఏడాది 82 శాతం రైతులకు జమ చేశారు. దీనితో, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలలాను తనిఖీ చేసిన డిఈఓ రేణుక దేవి



కొనసాగుతున్న పనులను పరిశీలిస్తున్న డిఈఓ రేణుకాదేవి

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (మే 24)ః అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో కొనసాగుతున్న మరమ్మతుల పరిశీలన. అమ్మ ఆదర్శ పాఠశాలలో కమిటీల ద్వారా చేపట్టే పనులను ఈనెల 30 వరకు పూర్తిచేయాలని అధికారులకు ఆదేశిం చారు. శుక్రవారం మండలంలోని సూరయ పల్లి సాలింపూర్ చెల్లాపూర్ పాఠశాల లో పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రేణుక మాట్లా డుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు వచ్చిన నిధులను పూర్తిగా సద్విని యోగం చేసుకోవాలన్నారు. కనీస వసతులైన నీటి సౌకర్యం టయిలెట్స్ మరమ్మ తులు తదితర పనులను చేపట్టాలన్నారు. పనులన్నీ నాణ్యతగా ఉండాలని సూచించారు వర్షాలు కురిసే సమయంలో లీకేజీలు ఉంటే సరి చేసుకోవాలన్నారు పర్యవేక్షిస్తూ వేగవంతంగా పూర్తయ్యేలా సంబంధిత ఆదేశించారు. సంబంధిత పాఠశాల ఉపాధ్యాయులు అత్యవసరమైన పనులను సంబందింత గుర్తించి దగ్గరుండి వాటిని చేపట్టేలా చేపట్టేలాచర్యలు తీసుకోవాలన్నారు. ఎంపిడివో విజయలక్ష్మి ఎంఈవో వెంకటయ్య చెల్లాపూర్ పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్ హెచ్ఎం లు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సెంద్రీయ ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి



సేంద్రియ ఎరువులు పరిశీలిస్తున్న పంచాయతీ కార్యదర్శి

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 24)ః సెంద్రీయ ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలో డంపింగ్ యాడ్ ను ఆయన సందర్శించి సెంద్రీయ ఎరువులను పరిశీలించారు. అనంతరం డంపింగ్ యాడ్ లో ఎనిమిది క్వింటాళ్ల సెంద్రీయ ఎరువులు తయారు చేసి సిద్ధంగా ఉంచామని, అవసరమైన రైతులు పోలాలకు వినియోగించుకోవాలని తెలిపారు. ఇట్టి ఎరువులకు కీలోకి రూ.5 చొప్పున విక్రయాలు చేస్తున్నామని ఆసక్తి గల రైతులు ఎరువులను తీసుకెళ్లి సద్వినియోగం చేసుకోవాలన్నారు. సెంద్రీయ ఎరువుల ద్వారా రైతులు పండించే పంటలు అధిక దిగుబడులు ఇస్తాయని, పంటలను ఎంతో పుష్టికంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక



కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

దోమ, మేజర్ న్యూస్ (మే 24)ః దోమ మండల పరిధిలోని రాకొండ గ్రామనికి చెందిన 3. వార్డుమాజీ వార్డు నెంబర్ గుగ్గిల లక్ష్మి నర్సిములు శుక్రవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సమక్షంలో పార్టీలో కలిశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీ ప్రతిష్ట కోసం ఎల్లవేళలా కష్టపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు లక్ష్మయ్య, వెంకటయ్య, మాజీ ఉపసర్పంచ్ కొత్త జంగయ్య, చాపల శ్రీనివాస్, మజ్జిగ వెంకటయ్య,కొత్త చంద్రయ్య, మజ్జిగ మహేష్, బండిచిన్న నరసింహులు, మజ్జిగ నరసింహులు, కొత్త అంజయ్య,బండి రమేష్,బండి జంగయ్య, మజ్జిగ సంతోష్, కావాలి లక్ష్మయ్య,మజ్జిగ శ్రీనివాస్, బండి నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం రైతులందరికీ బోనస్ వెంటనే ఇవ్వాలి

● మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరోత్తం రెడ్డి



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (మే 24)ః మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరోత్తంరెడ్డి శుక్రవారం విలేకర్ల సమావేశం లో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సన్న రైతులు మాత్రమే బోనస్ ఇస్తామని ప్రకటిచింది కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అన్ని వడ్ల కు బోనస్ ప్రకటించాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో రైతులు పండించిన అన్ని వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని ఎన్నికల సమయంలో చెప్పారు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మాట మరిచిందని అన్నారు. సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పడం ఆశ్చర్యకరంగా ఉంది అన్నారు. వెంటనే అన్ని అన్ని వడ్ల కు బోనస్ ప్రకటించాలి కోరారు.

# అంగరంగ వైభవంగ తిరుమలనాథ స్వామి కళ్యాణ మహోత్సవం

పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి





పూడూరు మేజర్ న్యూస్ (మే 24)ః ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని రాకంచెర్ల గ్రామంలో వెలసిన శ్రీ తిరుమలనాథ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని మాజీ సర్పంచ్ డిసిసి ప్రధాన కార్యదర్శి పెంటయ్య ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ..స్వామివారి కరుణాకటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వర్షాలు బాగా పడి పంటలు సుభిక్షంగా పండి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని స్వామివారిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లేశం, జడ్పిటిసి మేఘమాల ప్రభాకర్ గుప్తా, సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు కడుమూరు ఆనందం, రఘునాథరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వెంకటేశ్వర రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మాజీ సర్పంచ్ కృష్ణ, రఘురాం రెడ్డి, సాయన్న, శ్రీనివాస్ గుప్తా, సుభాష్, చిన్న నారాయణ, యువజన నాయకులు మాజీ సర్పంచ్ మధుసూదన్, జాజుల నరసింహ, సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సూర్య వార్తకు స్పందించిన ఎక్సైజ్ సీఐ


బెల్టుషాపులలో మద్యం మహాపిరం
- ఎక్సైజ్ అధికారులు స్పందించాలంటున్న సామాన్య ప్రజలు

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** బెల్టు షాపులలో మద్యం మహా పిరం అని రెండు రోజుల క్రితం సూర్య దినపత్రికలో వచ్చిన వార్త కు ఎక్సైజ్ అధికారులు సీఐ స్పందించి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉన్న బెల్ట్ షాపులను తనిఖీ చేసి భారీగా మద్యం పట్టుకుని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ మాట్లాడుతూ వైన్స్ యాజమాన్యం వారు బెల్ట్ షాపులకు మద్యం ఇవ్వవద్దని అని సూచించామని అన్నారు. బెల్టు షాపులో పట్టుబడ్డ మద్యం సీజ్ చేస్తామని తెలిపారు. తిరిగి పునరావృతం కాకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైన్స్ షాపులో మద్యం అధిక ధరలకు అమ్ముతున్నారు అని ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎన్నికల కోడ్ ఉన్నందున నిబంధనలు పాటించాలి అని సూచించారు.

## మలక్‌పేట బదిరుల ఆశ్రమ పాఠశాలలో అడ్మిషన్లు ఆహ్వానం

**లింగాల, మేజర్ న్యూస్:** ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాల (చెవిటి), మలక్ పేట్, హైదరాబాద్ లో అర్హులైన పిల్లలు చదువుకోవడం కోసం అడ్మిషన్లు జరుగుతున్నాయని ఈజీఎస్ ఏపిఓ ఇమామ్ అలీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ వికలాంగులు,వయోవృద్ధులు మరియు ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ హైదరాబాద్ ఆధ్వర్యములో 2004-05 సంవత్సరానికి 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు అడ్మిషన్లు జరుగుతున్నాయని తెలిపారు. అడ్మిషన్లు పొందాలనుకునేవారు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తులు పొందవచ్చని తెలిపారు. అడ్మిషన్లు పొందిన విద్యార్థు లకు ఉచిత విద్యతో పాటు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, స్కూల్ యూనిఫాం, ఉచిత భోజనం, హాస్టల్ వసతి, కంప్యూటర్ శిక్షణ మరియు ప్రభుత్వము అందజేయు అన్ని సౌకర్యాలు కల్పించబడును. అడ్మిషన్ల కొరకు సంప్రదించ వలసిన ఫోన్ నెంబర్లు 9440362946కు గానీ 9490942597 సంప్రదించాలని కోరారు.

## అమ్మపల్లి గ్రామంలో తీవ్ర నీటి ఎద్దడి



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అమ్మపల్లి గ్రామంలో తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడింది రెండు రోజుల నుండి కరెంటు లేకపోవడంతో ప్రజలకు తాగునీరు లేక చాలా ఇబ్బందులు పడ్డారు. శుక్రవారం వాటర్ ట్యాంకర్ రావడంతో ప్రజలు ట్యాంకర్ ద్వారా నీటి సరఫరాకు గ్రామస్తులకు అందజేయడం ద్వారా కాస్తంత ఉపశమనం కలిగింది. ఈ ఇబ్బంది ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో ఇంకా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని గ్రామస్తులు వాపోయారు. అధికారులు వెంటనే స్పందించి ఈ యొక్క సమస్యని తీర్చాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## వేర్వేరు ఘటనలలో దొంగతనం చేసిన ఇద్దరు వ్యక్తులకు రిమాండ్ : ఎస్సై కే శ్రీనివాస్




**గద్వాల మేజర్‌న్యూస్:** గద్వాల పట్టణంలో వేర్వేరు ఘటనలలో దొంగతనం చేసిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు రిమాండ్కు తరలింపు. గద్వాల పట్టణంలో గత నెల 24/04/2024 న ఆంధ్రప్రదేశ్ లోని చీరాల గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు కారులో వచ్చి గద్వాల పట్టణంలోని విఘ్నేశ్వర హ్యాండ్లూమ్ చీరల షాప్ లో ఏడు చీరలు దొంగిలించిన వ్యక్తులలో ఒక్కరు దేవర శివ అనే వ్యక్తిని రిమాండ్ కు తరలింపు. గద్వాల పట్టణంలోని లేడీస్ కార్నర్ షాపు కౌంటర్లో 20,000 రూ" దొంగతనం చేసిన మేకల వెంకటేష్ గద్వాల నివాసి వ్యక్తిని రిమాండ్ కు తరలించినట్టు గద్వాల్ పట్టణ ఎస్సై కే శ్రీనివాస్ తెలిపారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

### - జిల్లా కలెక్టర్ జి రవి నాయక్





**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** నకిలీ విత్తనాలు విక్రయించకుండా వ్యవసాయ శాఖ,పోలీస్ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన టాస్క్ పోర్స్ టీమ్ లు కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ ఆదేశించారు.శుక్రవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయం లో వ్యవసాయ శాఖ అధికారులు,పోలీస్ శాఖ అధికారులతో జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండలం లో వ్యవసాయ అధికారులు విత్తన డీలర్ ఔట్ లెట్ లను అన్ని తనిఖీ లు నిర్వహించాలని అన్నారు.విత్తన డీలర్ ఔట్ లెట్ లలో విత్తన లైసెన్స్, వ్యాలిడిటీ చెక్ చేయాలని,అదే విధంగా వచ్చిన విత్తన స్టాక్, రేట్ బోర్డుపై రాయాలని సూచించారు.విత్తన డీలర్ రైతులకు విత్తనం విక్రయం కు సంబంధించి రశీదు ఇవ్వాలని అన్నారు. వ్యవసాయ సీజన్ లో నకిలీ విత్తనాల వలన రైతులు పంట దిగుబడి రాక నష్ట పోయే ప్రమాదం వుందని,వ్యవసాయ,పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, స్థానిక ఇంటెలిజెన్స్ సమాచారం తీసుకోవాలని,నకిలీ విత్తనాలు అమ్మితే వారిపై టాస్క్ పోర్స్ టీమ్ వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. విత్తనాలు ఎక్కడ నుంచి రైతు దగ్గర నుంచా,గ్రామం లో విత్తన డీలర్ ఔట్ లెట్ ,బయట నుంచి తీసుకు వచ్చి విక్రయం చేస్తున్నారా,మధ్య వర్తుల ద్వారా విక్రయం చేస్తున్నారా తదితర అంశాలు వ్యవసాయ అధికారులు పరిశీలించాలని అన్నారు.నకిలీ విత్తనాలు వలన గతం లో పంట నష్ట పోయిన ప్రాంతాల వివరాలు తదితర సమాచారం డేటా ఉండాలని అన్నారు. బయట మార్కెట్ నుండి ఒకటే బ్రాండ్ విత్తనం తక్కువ ధరకు అమ్మితే పరిశీలించాలని అన్నారు. నకిలీ విత్తనాలు బారిన పడకుండా వ్యవసాయ శాఖ లైసెన్స్ పొందిన డీలర్ దగ్గర నే రైతులు కొనేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కలిగించాలని అన్నారు. విత్తన డీలర్ నుండి రసీదు తీసుకోవాలని, విత్తన పాకెట్ పంట కోత వరకు భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. లూజ్ పాకెట్ లు,పగిలిన సంచులు,డబ్బాల విత్తనాలు,గడువు ముగిసిన విత్తనాలు కొనుగోలు చేయ రాదని తదితర విషయాల పై రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కలిగించాలని అన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మండల అధికారులు, ఏ. ఈ. ఓ. ల ద్వారా ప్రతి గ్రామం లో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, రైతులకు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు పై జాగ్రత్త ల పై అవగాహన కలిగించ నున్నట్లు తెలిపారు.ఈ సమావేశం లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు,డి.ఎస్.పి.రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పిఎస్ సునంద మల్టిస్పెషాలిటి ఆస్పత్రి నూతన భవనం ప్రారంభోత్సవం

**- రిబ్బన్ కటింగ్ చేసిన పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి - ముఖ్యఅతిథిగా హాజరైన గుర్మిట్కాల్ ఎమ్మెల్యే శరణ గౌడ**









**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో లోని పిఎస్ సునంద మల్టిస్పెషాలిటీ హాస్పటల్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమం భాగంగా పేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి చేతుల మీదుగా ఘనంగా జరిగింది. ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి మాట్లాడుతూ నారాయణ పేట జిల్లాలోని మారుమూల ప్రాంతంలో ఇలాంటి ఆసుపత్రి నిర్మించడం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన కర్ణాటక కి చెందిన గుర్మిట్కాల్ ఎమ్మెల్యే శరణ గౌడ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రం నుండి నారాయణ పేటకు వైద్యం కోసం చాలా మంది వస్తుంటారని ఇలాంటి ప్రదేశంలో మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించడం చాలా ఆనందదాయకంగా ఉందని అన్నారు, డాక్టర్ ప్రసాద్ శెట్టి లాంటి యువ వైద్యులకు నా ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ గందే అనసూయ చంద్ర కాంత్, కౌన్సిలర్ మహేష్, రథంగ పాండు రెడ్డి,పగుడాకుల శ్రీనివాస్,సత్య యాదవ్, రఘువీర్ యాదవ్,వెంకట్రామిరెడ్డి,బి.రాము,ఉమేష్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ ప్రసాద్ శెట్టి, దీపికా శెట్టి, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 9న గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష

### - జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జూన్ 9వ తేదీన గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష రాయబోయే విద్యార్థులు నిర్ణీత సమయానికి ఒక్క నిమిషం ఆలస్యం వచ్చిన పరీక్ష కేంద్రంలోకి అనుమతించబోరని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు . తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఈ మేరకు నియమ నిబంధనలతో కూడిన ప్రకటన ఆన్లైన్ లో ఉంచినట్లు తెలిపారు. 9వ తేదీన ఉదయం 10.30 నుండి 1.00 గంట వరకు జరిగే ప్రిలిమినరీ పరీక్షకు విద్యార్థులను ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు మాత్రమే పరీక్ష కేంద్రం లోకి అనుమతిస్తారని, 10 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన అనుమతి ఉండదని తెలిపారు. విద్యార్థులకు ఓ.యం.ఆర్ షీట్ నింపడంలో సరైన అవగాహన లేకపోవడం వల్ల జవాబు పత్రం తిరస్కరణకు గురి అవుతుంటాయని దీనిని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ పబ్లిష్ సర్వీస్ కమిషన్ ఈసారి ముందుగానే ఆన్లైన్ లో నమూనా ఓ.యం.ఆర్ షీట్ ను అందుబాటులో ఉంచిందని. దీనితో పాటు హాల్ టికెట్‌లో ఉన్న నియమ నిబంధనల కాపీని సైతం ఆన్లైన్‌లో ఉంచడం జరిగిందన్నారు. గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష రాయబోయే విద్యార్థులు http://www.tspsc.gov.in వెబ్‌సైట్‌లో వెళ్లి నమూనా ఓ.యం.ఆర్. షీట్ ను, హాల్ టికెట్ నియమ నిబంధనల కాపీ నీ డౌన్లోడ్ చేసుకొని సాధన చేసుకోవాలని సూచించారు. ముందుగానే సాధన చేసుకోవడం ద్వారా చివరి నిమిషంలో లేదా కంగారులో పొరపాటు చేసే ప్రమాదం తప్పుతుందని తెలిపారు. మే,23 నుండి ఓ.యం.ఆర్ షీట్ ఆన్లైన్ లో అందుబాటులోకి వచ్చిందని అదే విధంగా జూన్ 1 నుండి అభ్యర్థులు తమ హాల్ టికెట్ ను వెబ్ సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు.


విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, అచ్చంపేట, టౌన్, రూరల్, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పెదర, ఉప్పునుంతల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456